


# కరపత్రం

SINCE 2014

బుధవారం సెప్టెంబర్ 10 2025 సంపుటి :0 సంచిక :324 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

## తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ

## వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటేసిన మాజీప్రధాని దేవేగౌడ





### ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం

- మొత్తం 781 మంది సభ్యులలో 768 మంది పార్లమెంట్ సభ్యుల ఓటింగ్
- విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పై విజయం
- భారత రాష్ట్ర సమితి, బీజేపీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు



వివరాలు 2 లో..




వివరాలు 2 లో..

నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ఉదయం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగా ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించండి..

## కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి



దిల్లీ: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు.

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి

దిల్లీ: పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. ఎంపీలు మల్లు రవి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

### నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్న హరీష్



గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. పేజీ 2లో ▶

# ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా..

### హామీలను నెరవేరుస్తున్నాం: పొంగులేటి



కూసుమంచి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రూ. 8.19 లక్షల కోట్లు అప్పు చేసిందని, పేదవారికి కష్టం కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందన్నారు.

పేజీ 2లో ▶

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



2 లో

హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 10 2025

# సంపాదకీయం

## భారత్ చేయి విడిస్తే అమెరికాకే భారం

భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం అమెరికాకు కలిమి, బలిమి కలిగించేదేకానీ భారమయ్యేది కాదు, కాబోదు. అయినా ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని ప్రపంచ పురాతన ప్రజాస్వామిక రాజ్యం ఎందుకు దూరం చేసుకుంటోంది? 1940ల తుదినాళ్లలోను, 1950ల తొలినాళ్లలోను 'చైనాను కోల్పోయింది ఎవరు?' అన్న అంశంపై అమెరికాలో తీవ్ర చర్చ జరిగింది. అక్టోబర్ 1949లో జనచైనా (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ఆవిర్భావం అమెరికా రాజకీయవేత్తలు, శాసన నిర్మాతలను అమితంగా కలవరపరిచింది. మహానాయకుడు మావో నేతృత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ చాంగ్%-%కై%-%షేక్ నాయకత్వంలోని జాతీయవాద కొమింగ్‌టాంగ్‌ను ఓడించి జనచైనాను నెలకొల్పింది. ఈ పరిణామం కమ్యూనిజంపై ప్రచ్ఛన్నయుద్ధంలో ప్రజాస్వామ్యానికి ఒక వినాశనకర ఓటమిగా, అమెరికా విదేశాంగ విధానం వైఫల్యంగా వాషింగ్టన్ పాలకవర్గాలు భావించాయి. భారత స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి, లేదా ఆలోగానే మరొక పరిణామం అమెరికా పాలకవర్గాలలో మరో తీవ్ర అలజడికి కారణమయ్యేందుకు ఆస్కారమున్నది. అమెరికాకు దూరమై, చైనా, రష్యాలకు భారత్ సన్నిహితమవడమే ఆ సంభావ్య పరిణామం. అదే జరిగితే 'భారత్‌ను కోల్పోయింది ఎవరు?' అనే విషయమై అమెరికాలో సంచలనశీల వాదోపవాదాలు జరగడం ఖాయం. భారత్‌తో మైత్రి పెద్దగా ప్రాధాన్యం లేని విషయంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్నారు! ఇది సబబేనా? అమెరికా%-%భారత్ స్నేహబంధం 21వ శతాబ్ది అత్యంత ప్రధానమైన వ్యూహాత్మక భాగస్వామ్యాలలో అగ్రగణ్యమైనది. రక్షణ రంగంలో సహకారం, సాంకేతికతల ఆదాన ప్రదానాల నుంచి పసిఫిక్ మహాసముద్ర తీరస్థ ప్రాంతాలలో శాంతి సుస్థిరతలకు ఇతోధిక కృషి దాకా పరస్పర గౌరవ విశ్వాసాలు, ఉమ్మడి ప్రయోజనాలకు దృఢమైన పునాదులను న్యూఢిల్లీ, వాషింగ్టన్ నిర్మించుకున్నాయి. అయితే ఇప్పుడు ఆ పునాదులు కదిలిపోతున్నాయి. కారణమేమిటి? భారత్‌పై కనీవినీ ఎరుగని రీతిలో ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలు, భారత్ పట్ల ఆయన ప్రదర్శిస్తున్న తిరస్కారపూరిత వైఖరి. ఇవి ఉభయ దేశాల మధ్య దౌత్య ఘర్షణలకు దారితీస్తున్నాయి. అమెరికాకు ప్రధాన శత్రువు అని భావిస్తున్న చైనాపై 30 శాతం సుంకాలు, ఇతర ఆసియా దేశాలపై 15 నుంచి 20 శాతం సుంకాలు మాత్రమే విధించిన ట్రంప్ భారత్‌పై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు! అమెరికా ప్రజలు సైతం హర్షించని నిర్ణయమిది అనడంలో సందేహం లేదు. పాతికేళ్లుగా భారత్–అమెరికా సంబంధాలను నిర్వచించి, నిర్ణయిస్తున్న, నిర్దేశిస్తున్న 'వ్యూహాత్మక భాగస్వామ్యం' ఏమయింది? ట్రంప్ నిర్ణయాలు, చర్యలు దానికి సమాధి తవ్వుతున్నాయి.అయితే ఆ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కాపాడుకుని పెంపొందించుకునేందుకు ఇంకా కాలం మించిపోలేదు –వాషింగ్టన్ అభిలషిస్తే. భారత్ పట్ల ఘర్షణాత్మక వైఖరిని అమెరికా విడనాడాల్సిన సమయమాసన్నమయింది. బీటలువారుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పునరుద్ధరించుకుని దృఢతరం చేసుకోవాల్సిన అగత్యం ఎంతైనా ఉన్నది. ఇది ఇరుదేశాల ప్రయోజనాల పరిరక్షణకే కాకుండా ప్రపంచ దేశాల విస్తృత లబ్ధికి కూడా చాలా అవసరం. ఆగస్టు 26%-%27 అర్ధరాత్రి భారతీయ సరకులపై సుంకాలను రెట్టింపు (50 శాతం) చేశారు. అమెరికాకు భారత్ ఎగుమతి చేస్తున్న 8,700 కోట్ల డాలర్ల విలువైన సరుకులలో 4,800 కోట్ల డాలర్ల విలువైన సరుకులపై ఈ సుంకాల పెంపుదల భారం పడింది. జౌళి, బంగారు ఆభరణాలు, ముత్యాలు, చర్మ ఉత్పత్తులు, సముద్ర ఆహారోత్పత్తులు (ముఖ్యంగా రొయ్యలు), ఆటోమొబైల్స్ విడిభాగాల ఎగుమతులు ఈ సుంకాల భారాన్ని భరించవలసివున్నది. ప్రస్తుతానికి ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ సుంకాల పెరుగుదల నుంచి మినహాయించారు. భారత్ ఎగుమతులపై అమెరికా సుంకాల పెరుగుదలకు కారణమేమిటి? రష్యా నుంచి చమురు, సహజ వాయువు, సైనిక సామగ్రిని భారత్ కొనుగోలు చేయడమే! ఈ కొనుగోళ్ల నుంచి లభిస్తున్న ఆదాయంతోనే రష్యా, ఉక్రెయిన్‌పై ఎడతెగని యుద్ధం చేయగలుగుతోందని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఈ అభియోగాన్ని న్యూఢిల్లీ తీవ్రంగా ఖండించింది. అదొక నిరాధారమైన ఆరోపణ అని సహేతుకంగా స్పష్టం చేసింది. చైనా తమకంటే చాలా పెద్ద ఎత్తున రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందని, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా రష్యా నుంచి 6,700 కోట్ల డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంటున్నాయని, అయినా చైనా, యూరోపియన్ దేశాలపై అమెరికా అధిక సుంకాలు విధించలేదని భారత్ ఆక్షేపించింది. భారత్‌పైనే వివక్ష ఎందుకు అని ప్రశ్నించింది.ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు కేవలం ఆర్థిక జరిమానాలు కాదు. అవి రాజకీయ సంకేతాలు. వ్యూహాత్మక స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరిస్తున్నందుకు భారత్‌కు శిక్షగా అమెరికా ఆ ప్రతీకార సుంకాలు విధించిందని న్యూఢిల్లీ అధికార వర్గాలు సునిశ్చితంగా విశ్వసిస్తున్నాయి. ఆ సుంకాల పర్యవసానాలు భారత్‌కు తీవ్ర నష్టదాయకంగా పరిణమించనున్నాయి. అమెరికా విపణిలో భారతీయ సరుకులు పోటీ సామర్థ్యాన్ని కోల్పోనున్నాయి. స్వదేశంలో తిరుపూర్, సూరత్, విశాఖపట్నంలో వేలాది కార్మికులు వీధిన పడవలసే పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా వినియోగదారులు అధిక ధరలు భరించవలసిరావడంతో ఆ దేశ వ్యాపారస్తులు ఇప్పటికే వియత్నాం, ఈక్విడార్, థాయిలాండ్, టర్కీ నుంచి భారతీయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా వివిధ సరుకుల దిగుమతికి ఇప్పటికే ఏర్పాట్లు చేసుకొంటున్నారు. సూరత్‌లో బంగారు ఆభరణాల శ్రామికులు, తిరుపూర్‌లో జౌళి కార్మికులు, విశాఖపట్నంలో రొయ్యల సాగుదారులు కోలుకోలేని రీతిలో నష్టాలపాలయ్యారు. ఇది అటు అమెరికాకు కానీ, ఇటు భారత్‌కు కానీ లాభదాయకం కాని పరిస్థితి. ఉభయులకూ నష్టాలు ఖాయంగా వాటిల్లుతాయి. ఇంకెంత మాత్రం ఈ పరిస్థితి కొనసాగకూడదు. దీనిని తొలగించుకోకపోతే భారత్%-%అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు అడుగంటుతాయి. ఆర్థిక వ్యవస్థల సౌష్ఠవమూ దెబ్బతింటుంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ వాణిజ్య యుద్ధం పెచ్చరిల్లుతున్నప్పటికీ రక్షణ రంగంలో భారత్ అమెరికాల మధ్య సహకారం యథాతథంగా ఉన్నది. సైనిక సహకారాన్ని మరింత దృఢతరం చేసుకునేందుకు, అత్యాధునిక ఆయుధాల ఉత్పత్తిలో భాగస్వామ్యాన్ని పెంపొందించుకొనేందుకు, 'టైగర్ ట్రయంఫ్' పేరిట సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహించేందుకు భారత్, అమెరికాలు ఫిబ్రవరి 2025లో పరస్పరం సంకల్పించుకున్నాయి. పలు అత్యాధునిక యుద్ధ విమానాలు, నవీన సైనిక సామగ్రిని అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు భారత్ నిర్ణయించుకున్నది. ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలతో రక్షణ రంగంలో ఈ సహకారానికి తీవ్ర విఘాతమేర్పడే అవకాశమున్నది. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు, ఇండో%-%పసిఫిక్ ప్రాంతంలో ఒక కీలక శక్తి. అమెరికా ఈ వాస్తవాన్ని విస్మరిస్తే 'క్వాడ్' బలహీనపడే ప్రమాదమున్నది. అది, అమెరికాకు ఏ మాత్రం శ్రేయస్కరం కాని పరిణామమవుతుంది.భారత్ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి తన సార్వభౌమత్వాధికార వ్యక్తీకరణేగానీ, ఏ దేశాన్నీ ధిక్కరించడంగానీ, సవాల్ చేయడం గానీ కాదని అమెరికా గుర్తించాలి. విదేశీ వాణిజ్యంలో ఏ దేశమైనా స్వీయ జాతీయ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యమిస్తుంది. మరి రష్యా నుంచి చమురు, సహజవాయువు, సైనిక సామగ్రి కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌ను ప్రతీకార సుంకాలతో శిక్షించడం సమంజసమేనా, ట్రంప్ గారూ? దూరదృష్టితో తీసుకోని నిర్ణయాలు అమెరికాకు ప్రతికూలంగా పర్యవసించడం ఖాయం. ఉభయతారకంకాని చర్యలకు బదులుగా వాషింగ్టన్ ఇలా వ్యవహరించడం ఇరు దేశాలకూ శ్రేయస్కరంగా ఉంటుంది

# ఉపరాష్ట్రపతిఎన్నికకు పోలింగ్

మొదటిపేజీ తరువాయి
అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు– హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు– హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ– చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు– హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ–పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం పార్టీలకు అతీతంగా ఆయనకు ఓటేయాలని విస్తృత ప్రచారం చేశాయి. ఎన్డీయే అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ హడావుడి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు– వేసే వెసులుబాటు– ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.

# గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి
గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు.గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గ్రూప్ 1 కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు– అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు నుంచి 8 నెలల లోపు రీ వాల్యూషన్ లేదా మెయిన్స్ పరీక్ష తిరిగి పెట్టాలని హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని కొనియాడారు.హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో న్యాయం నిలబడిందని.. ధర్మం గెలిచిందని ఆయన అన్నారు. ఇది గ్రూప్ 1 బాధితుల, నిరుద్యోగుల విజయమని అన్నారు. గతంలో గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని ఇ÷వా పార్టీ పక్షాన వాస్తవాలు ప్రజలముందు పెట్టానని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో టీ–జీపీఎస్సీ తనకు నోటీ–సులు ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మరి ఇప్పుడు హైకోర్టు తీర్పునకు ఏం సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకల్లో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగడుగునా అండగా నిలిచారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో కూరగాయల లెక్క అమ్ముకోవాలని పన్నిన కుట్రలకు హైకోర్టు అడ్డుకట్ట వేయడం చారిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి
టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్–1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్–1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు–న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్–1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్–1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించాలో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ–వాల్యుయేషన్ లేదా రీ–మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం

మొదటిపేజీ తరువాయి
ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 768 మంది పార్లమెంట్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

భారత రాష్ట్ర సమితి, బీజేపీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్‌డీఏ తరపున సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పోటీ చేశారు. పార్లమెంట్ కొత్త భవనంలోని 'ఎఫ్–101' గదిలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు.

**బాల్యం, విద్య**

సీపీ రాధాకృష్ణన్ ఆగస్టు 23, 1957న తమిళనాడులోని తిరువూరులో జన్మించారు. కోయంబత్తూరులోని పిఎస్జి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ లో డిగ్రీని పొందారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయ, సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు.

పొలిటికల్ కెరీర్, పదవులు

రాధాకృష్ణన్ తన రాజకీయ జీవితాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో ప్రారంభించారు. వివిధ కీలక పదవులను నిర్వహించారు:

పార్లమెంట్ సభ్యుడు: 1998, 1999లలో కోయంబత్తూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు.

బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్ష పదవి: 2014–2019 మధ్యకాలంలో బీజేపీ తమిళనాడు అధ్యక్షుడిగా పనిచేశారు.

కేరళ గవర్నర్: 2024 సెప్టెంబర్ 6 వరకు కేరళ గవర్నర్‌గా ఉన్నారు. ఈ పదవికి ముందు ఆయన జారండ్ గవర్నర్‌గా కూడా సేవలందించారు.

ఉపరాష్ట్రపతి: 2025లో భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

రాజకీయాల్లోకి రాకముందు, రాధాకృష్ణన్ వ్యాపార రంగంలో కూడా ఉన్నారు, కానీ సమాజ సేవకు తన సమయాన్ని కేటాయించడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.

# ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా..

మొదటిపేజీ తరువాయి
రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రాబోయే మూడేళ్లలో అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటించారు. కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో కిష్టాపురం నుంచి నర్సింహులగూడెం వరకు రూ.1.33 కోట్లతో చేపట్టనున్న పీఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

## సీఎం వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ఫేక్ ప్రచారం.. కేసు నమోదు చేసిన సీఐడీ

అమరావతి: సీఎం చంద్రబాబు వ్యాఖ్యలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో జరుగుతున్న ఫేక్ ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ప్రచారం చేస్తున్న వారిపై సీఐడీ కేసు నమోదు చేసిందని సైబర్ క్రైమ్ ఐజీ రవికృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక మొత్తంలో పురుగుమందుల వాడకం, యూరియా అధిక మోతాదు వినియోగం తగ్గించాలంటూ రైతులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఏఐ డీప్ ఫేక్ టెక్నాలజీ ద్వారా సీఎం వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారం సృష్టించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను అరికట్టడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 10 2025

# మైక్రో బ్రూవరి (బీర్ల తయారీ)ల నోటిఫికేషన్ రద్దు చేయాలి

- దశల వారి పోరాటానికి సిద్ధం...
- వామపక్ష యువజన సంఘాల డిమాండ్



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరి ఏర్పాటు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మైక్రో బ్రూవరి ఏర్పాటు కార్యక్రమాన్ని విరమించుకోవాలని వామపక్ష యువజన సంఘాలు అయినా ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, పివైఎల్ ఆధ్వర్యంలో స్థానిక భాస్కరరావు భవన్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య, పివైఎల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేని శ్రద్ధ తెలంగాణ ప్రాంతంలో మద్యాన్ని ఏరులై పారించడానికి చిత్తశుద్ధి చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో మద్యం, మత్తు పదార్థాల వల్ల యువత చెడు మార్గాల వైపు పయనిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరి ఏర్పాటు కోసం ఎక్సైజ్ శాఖ ఏర్పాటు చేయడమంటే కార్పొరేషన్ ప్రాంతంలో మరింత మద్యం ఏరులై పారే ప్రమాదం ఉందని సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం కార్పొరేషన్ లో ఇప్పటికే గల్లీకో వైన్ షాప్ ఏర్పాటు చేయడంతో పాటు వందల బెల్ట్ షాపులు ఇల్లీగల్ గా నడుస్తున్న ఏటువంటి చర్యలు తీసుకోకుండా అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ మైక్రో బ్రూవరి విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బీర్ల తయారీ నోటిఫికేషన్ ద్వారా కిరాణా కోట్టులో కూల్డ్రింకులు దొరికినట్టుగా బీర్లు దొరికితే యువత చెడు మార్గం వైపు పయనించే పరిస్థితులు ఏర్పడి సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైక్రో బ్రూవరిలకు వ్యతిరేకంగా శుక్రవారం నాడు రామగుండం ఎక్సైజ్ సిఐకి వామపక్ష యువజన సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో మైక్రో బ్రూవరి ఏర్పాటు వెనక్కి తీసుకోకపోతే వామపక్ష యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో వామపక్ష యువజన సంఘం నాయకులు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, పివైఎల్ జిల్లా నాయకులు కట్టా తేజేశ్వర్, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు సూర్య, పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణ జయంతి వేడుకలు..







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట : సెప్టెంబర్ 9**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ నారాయణ రావు ఆయన జీవితం కలంతో తెలుగు యాస, తెలుగు భాష మీద ఎన్నో రచనలు చేసి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన రచనలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన 1992 లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తిగా పేరు పొందారని, ఆయన 2002 నవంబర్ 13 న పరమపదించారని, ఆయనను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించాలన్నారు. ఆయన మన మాతృభాష తెలుగు భాష గురించి ఎన్ని రచనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపోబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎస్జిఎఫ్ కొత్తపల్లి మండల స్థాయి అండర్ 14 , 17 ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ , అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ప్రారంభం.



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ మండల స్థాయి అండర్ 14 , 17 కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ , అథ్లెటిక్స్ క్రీడల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడమే కాకుండా వాటిలో విజయం సాధించడమే లక్ష్యంగా సాధన చేసి అగ్రగామిగా ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడలను ఎంపిక చేసుకోవాలని , వాటిలో పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా కావాలని సూచించారు. ప్రారంభానికి ముందు క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎంపిక పోటీలలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో ఆడతారని చెప్పారు.ప్రారంభోత్సవంలో భాగంగా అండర్ 14 అండర్ 17 పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు శ్రీనివాస్, పెట జిల్లా అధ్యక్షులు, గిన్నె శ్రీనివాస్ , శ్రీనివాస్ , ఈ.హరీష్ , బి. వేణుగోపాల్ , పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పోచమ్మ దేవాలయం ఈవో రాజయ్య ను ఘనంగా సన్మానించారు

- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట సెప్టెంబర్ 9**





కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో గోపగోని రాజయ్య జూనియర్ అసిస్టెంట్ గా19 సంవత్సరాలు విధులు నిర్వహించినారు. తర్వాత కరీంనగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఈవోగా సిరిసిల్ల పోచమ్మ గుడిలో ఈవోగా ప్రమోషన్ రావడం జరిగింది. ప్రమోషన్ వచ్చిన తర్వాత మొదటిసారి ఇల్లందకుంట గుడికి వచ్చిన ఈవో రాజన్న ని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట దేవస్థానంలో పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవా పక్షం ( సేవా పక్కవదా ) కార్యశాల





**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
ఈరోజు మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన సేవా పక్షం మెదక్ జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీనివాస్ గారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేయవలసిన కార్యక్రమాలు రక్తదాన శిబిరం - జిల్లా అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నిర్వహించాలి. ఒక్కో రక్తదాన శిబిరంలో కనీసం 75 యూనిట్లు తగ్గకుండా నిర్వహించాలి.ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీలో స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలి.స్వచ్ఛభారత్: శక్తికేంద్రం, మండల కేంద్రంలో ముఖ్యమైన స్థానాలో నిర్వహించాలి. స్వచ్ఛభారత్ చేయడానికి ముందు పరిసరాల ఫోటో, స్వచ్ఛభారత్ నిర్వహించిన తర్వాత పరిసరాల ఫోటో, చిన్న వీడియోలు తీయాలి. ఈ కార్యక్రమానికి స్థానిక సెలబ్రెటీలను ఆహ్వానించాలి.నమో మారథాన్, యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 2-3 కి.మీ నిర్వహించాలి.యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి.

**(1) ప్రవాస్- బూతొయిలో మొక్కలు నాటడం, దీనదయాళ్ జీకి నివాళులు అర్పించడం, ప్రసంగం.**
**(2) జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం**
**(3) డాక్యుమెంటరీ ప్రదర్శన, (4) ఖాదీ స్టాల్**

దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ- ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో నిర్వహించాలి.విశిష్ట (పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, అర్జున అవార్డ్ పొందిన) వ్యక్తులకు సన్మానం -హైదరాబాద్ మహాత్మా గాంధీజీకి నివాళులు - లాల్బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు. ఇట్టి కార్యక్రమాలన్నీ చేయాలని జిల్లా నాయకులకు మండల నాయకులకు వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ch. శ్రీనివాస్ సంఘసాని సురేష్ ఈర్ల రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేష్ యాదవ్ రాజేందర్ శంకర్ గౌడ్ జనగాం ప్రబారి నందా రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శులు MLN రెడ్డి విజయ్ కుమార్ సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు అశోక్ సాదుల బాదే బాలరాజు అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సతీష్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కవితా రెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసీ రెడ్డి జిల్లా నాయకులు లోకేష్ ఆకుల ప్రభాకర్ శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులు మండల సేవా పక్వాడ్ కన్వీనర్లు కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ - ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లానర్సాపూర్ అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధితకుటుంబాలకు ప్రభుత్వం అందించే సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు, కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కిషోర్ గౌడ్ అభ్యర్థన మేరకు ప్రదీప్ కుమార్ కు మంజూరైన ?31,500/బిముప్పై ఒక్క వేయి ఐదు వందల రూపాయల చెక్కును,
(2) తూప్రాన్ కి చెందిన నంద్యాల వీరేశం కి మంజూరైన ?11000/బిపదకొండు వేల రూపాయలచెక్కును మంగళవారం ఎమ్మెల్యే సునితారెడ్డి లబ్ధిదారుల కుటుంబసభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీఆర్ఎస్ శ్రేణులు, మన్సూర్, సత్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,ప్రసాద్ ,పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, మాజీ కౌన్సిలర్ లు పంబల్ల రాంచందర్ , తంగేడుపల్లి ఆంజనేయులు, కిషోర్ గౌడ్, ఎల్లమయ్య, సామ్యా నాయక్, సిలివేరు వీరేశం, అందూరి గణేష్,విఠల్ గుప్త,తదితరులు పాల్గొన్నారు...

# నర్సాపూర్ గర్భిణీ మహిళలకు రాజన్న మాతృదేవోభవ కానుక

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**





మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ స్వంత నిధులతో గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద నర్సాపూర్ పట్టణంలోని పలు వార్డులలో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ పౌడర్ మరియు ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.తల్లి గర్భాశయంలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 2,000 కిట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం 10,000 ప్రోటీన్ కిట్లను పేద మరియు మధ్యతరగతి గర్భిణీ స్త్రీలకు అందజేస్తాం అని ఆవుల రాజిరెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం. పోషకాహారం లోపం వల్ల తల్లులు, శిశువులు ఎదుర్కొనే సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రయత్నాన్ని నిరంతరంగా కొనసాగిస్తాం. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా పెరగాలంటే గర్భిణీ స్త్రీలకు కావాల్సిన ఆహార పదార్థాలు సమయానికి అందించాలి. అందుకే 'మాతృదేవోభవ కానుక'ను శాశ్వతంగా కొనసాగించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం" అని తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పింది

- విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం
-బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థినీ విద్యార్థులు ప్రతి చోట ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని, నిన్నటికి నిన్న అగ్రహారం జెఎన్టీయూ విద్యార్థులు వారి హక్కులు, మౌలిక వసతుల కోసం ధర్నా చేస్తే వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం దారుణమని, కాంగ్రెస్ పాలనలో నేటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థుల కష్టాలను గుర్తించి వారికి సరైన వసతులు కల్పించాలని, లేనియెడల భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున ధర్నాలు, రాస్తారోకో లు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఎండి. పర్వేజ్, రాకేష్, శివసాయి, వంశీ వున్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 10 2025

# కోడెల పంపిణీ కోసం ఆన్లైన్ లో ధరఖాస్తుల స్వీకరణ

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
-అవసరమైన ధృవీకరణ పత్రాలు వెంట తీసుకురావాలి
-జిల్లా వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in
-కోడెల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు రావాలి



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ఈ నెల 14 న ఆదివారం ఉదయం 09.00 గంటలకు వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకున్న రైతులు ధృవీకరణ పత్రాలతో రావాలని సూచించారు. అర్హులైన ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాలని చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ తెలిపారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# బస్సు ఆపలేదని ఆర్టీసీ డ్రైవర్ పై దాడి





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణం కోరుట్ల రోడ్ లోని బస్సు పాయింట్ వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ కు ప్యాసింజర్ కు మధ్య మంగళవారం సాయంత్రం వాగ్వివాదం చోటుచేసుకుంది. వేములవాడ నుండి మర్రిమడ్ల వెళ్ళే బస్సు ఆపలేదని ఓ వ్యక్తి డ్రైవర్ పై దాడి చేశాడు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ మొదలై బస్సు నిలిచిపోవడంతో కోరుట్ల రోడ్డులో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. దాడికి పాల్పడిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.బస్సు ఆపకపోవడంతో ఫుట్ బోర్డు పై నుండి కింద పడే వాడిని అని ప్రయాణికుడు డ్రైవర్ పై విరుచుకుపడ్డాడు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 09:**
ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు. కాళోజీకి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపర్డెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

# పెద్దంపల్లి గ్రామంలో భూ వివాదం కేసు నమోదు చేసిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 9**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పెద్దంపల్లి లో తేదీ 9- 9 - 2025 రోజున ఫిర్యాది కొత్త ఎల్లారెడ్డి తండ్రి చిన్న సాయిరెడ్డి గ్రామం పెద్దంపల్లి అను అతడు తమ ఊరిలో సర్వేనెంబర్ 1350/A లో తనకి 16 1/2 గంటలు భూమి కలదు అని తేదీ 15 8 2025 రోజున అదే గ్రామానికి చెందిన కొత్త తిరుపతిరెడ్డి తండ్రి మల్లారెడ్డి మరియు కొత్త గణపతి రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి అనువారు తాను లేని సమయంలో తన భూమిలో కి అక్రమంగా ప్రవేశించి దున్నుతుండగా తాను వెళ్లి ఎందుకు దున్నుతున్నారని అడగగా నాకు తక్కువ భూమి ఉంది అంటూ నానా బూతులు తిడుతూ నువ్వు భూమి లోకి వస్తే చంపుతానని బెదిరించినారని తెలుపగా కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు

# యూరియా గురించి రైతులు వేచి చూడడం బాధాకరంగా ఉంది ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ప్రధానమంత్రిగా మోదీనే ఉన్నాడు కదా.. మరీ రాష్ట్రానికి సరిపోయేంత యూరియా ఎలా వచ్చిందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మండిపడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదిక వద్ద యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతులను ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కలుసుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 15 రోజుల నుండి తిరుగుతున్నా యూరియా దొరకడం లేదని రైతులు ఎమ్మెల్యే ముందు వారి బాధలను ఏకరువు పెట్టారు. తిండి తిప్పలు లేకుండా యూరియా కోసం ఎదురుచూస్తే ఒక్క సంచి కూడా ఇవ్వడం లేదని రైతులు తమ బాధను వెల్లగక్కారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం యూరియా ఇవ్వకపోవడంతోనే రైతులకు సరిపోయేంత యూరియా అందించడం లేదని కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, కేసీఆర్ సీఎం ఉన్నప్పుడు కేంద్రంలో ప్రధానమంత్రిగా మోదీనే ఉన్నాడు కదా మరి అప్పుడెలా సరిపోయేంత యూరియా పంపిణీ జరిగిందని ప్రశ్నించారు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేక సరైన ఆలోచన లేక నేడు రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సకాలంలో ఎరువుల మందులను పంపిణీ చేశారని గుర్తుచేశారు. నేడు యూరియా కావాలంటే జిరాక్సులు తీయడానికే రైతుల సమయం సగం సరిపోతుందని, జిరాక్సులు అందజేసినా ఒక్క సంచి యూరియా కోసం నాలుగైదు రోజులు ఎదురుచూడాల్సి వస్తుందని అన్నారు. రైతులకు యూరియా సరఫరా అయ్యేంత వరకు విశ్రమించబోమని, దీని కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.
కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్న రైతులు నేడు అర్ధరాత్రి యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. మేము ధర్నాలు చేస్తేనే ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తుందని.. ఇలా అయితే ప్రతి రోజు రైతుల కోసం ధర్నాలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే నేడు రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# లింగంపల్లి గురుకుల పాఠశాల పాత డార్మెటరీ బ్లాకు కూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితం..

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ యొక్క పాత డార్మిటరీ బ్లాక్ మంగళవారం మధ్యాహ్నం కూలిన ఘటనలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ లింగంపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్ డి ఆర్ హెచ్ బృందం చేపట్టిన సహాయక చర్యలను కలెక్టర్ పర్యవేక్షించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మునిపల్లి మండలం, లింగంపల్లి గురుకుల పాఠశాలలో 1984లో నిర్మించిన పాత హాస్టల్ భవనంలో మంగళవారం మధ్యాహ్నం గోడ కూలిన ఘటన చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ప్రావిణ్య హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 601 మంది విద్యార్థులు చదువుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఆ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళుతున్న ముగ్గురు విద్యార్థులకు ఈ ఘటనలో స్వల్పంగా గాయాలయ్యాయని, వారికీ జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.
పాఠశాలలో ఎస్డిఆర్ఎఫ్ బృందం కూలిన మట్టి తొలగింపు, మట్టి శిఖరాల కింద ఉన్న విద్యార్థుల ట్రంకు బాక్సులు, వ్యక్తిగత సామాగ్రిని సురక్షితంగా బయటకు తీస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదకరమైన శిథిలావస్థకు చేరిన భవనాల వద్దకు వెళ్లకుండా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు తాత్కాలికంగా వసతికి ఇలాంటి ఇబ్బందులు లేవని అందుబాటులో ఉన్న తరగతి గదులు, హాస్టల్ గదుల్లో తాత్కాలిక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ (ఈ డబ్ల్యూ ఐ డి సి) అధికారులు సంఘటనా స్థలంలో పాడైన భవనాలను కూల్చివేయడం , వినియోగించటానికి వీలుగా వుండే గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాత్రి సమయంలో పనులు కొనసాగేందుకు తాత్కాలికంగా లైటింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ .7 కోట్లతో ప్రభుత్వానికి ఆమోదం కోసం ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు లేవని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు.
ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంఘటన స్థలాన్ని సందర్శించి ఘటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు విద్యార్థులను తాత్కాలికంగా సురక్షిత ప్రదేశానికి తరలించాలని ఆదేశించారు. అనంతరం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆయన పరామర్శించారు.

# చేనేత కార్మికుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం






**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 9**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల జమ్మికుంట పట్టణంలోని షత్రంజి చేనేత సంఘం లో గల చేనేత కార్మికుల కొరకు వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం ,ఎన్ సి డి క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది, షత్రంజి చేనేత సంఘంలో గల 115మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు మరియు ఎన్ సి డి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న కార్మికులకు ఎన్సీడీ పరీక్షలు నిర్వహించడం జరిగింది,చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు ఇవ్వడంజరిగింది.డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని,ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం,శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరుణ,డాక్టర్ మహోన్నత పటేల్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి,పంజాల ప్రతాప్ గౌడ్ షత్రంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు మంజుల,రజిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ మంజూరికి కృషి చేసిన ప్రభుత్వ విప్ కు సన్మానం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఆధునిక విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటుకు నిధుల మంజూరు కి కృషిచేసి, ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మంగళవారం రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ తరపున కార్యనిర్వహణాధికారి రమాదేవి అధ్యక్షతన చైర్మన్ ఛాంబర్ లో శాలువాతో ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రవణ్ కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జయ కుమారి, అశోక్, ఈఈ రాజేష్, డీఈలు మధు రఘునందన్, మహిపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, గోలి శ్రీనివాస్,ఎడ్ల శివ సాయి, ఆగమ రావు ఆలయ అర్చకులు ఉన్నారు.

